1
నవతెలంగాణ
నవ్యత తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
గురువారం | జులై 18, 2024 | www.navatelangana.com

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

బజార్‌హత్నూర్ : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ అన్నారు. బుధవారం తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆయన స్వగ్రామం జాతర్ల గ్రామ వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మపేరుతో మొక్క నాటాలని ప్రధాని మోడీ పిలుపు మేరకు తన మాతృమూర్తి గోడం భీంబాయి పేరు మీద మొక్క నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణంలో అనేక మార్పులు జరిగి సమతుల్యత దెబ్బతింటోందని, దానికి అడవులు నరికివేత ప్రధాన కారణమని అన్నారు. గడిచిన వేసవిలో పెరిగిన ఉష్ణోగ్రతతోనైనా మనం మేల్కొని మొక్కలు నాటి రక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు పోరెడ్డి శ్రీనివాస్, నాయకులు మేకల వెంకన్న, నానం రమణ, ఈశ్వర్, భోజారెడ్డి, గణేష్, ఉత్తం జాంసింగ్, శంకర్ పాల్గొన్నారు.



నేడు రూ.లక్ష లోపు రైతుల రుణ మాఫీ

నవతెలంగాణ-జైపూర్

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన విధంగా రూ.2లక్షల రుణమాఫీ పథకం మొదటి దఫాలో రూ.లక్ష లోపు పంట రుణం మాఫీ చేస్తోంది. ఈ మేరకు జిల్లాల వారీగా రుణమాఫీకి సంబంధించిన వారి వివరాలతో కూడిన లిస్టును మంగళవారం విడుదల చేశారు. వ్యవసాయ శాఖ ద్వారా వెలువడిన లిస్టు ప్రకారం రూ.లక్ష లోపు రుణం పొందిన రైతులకు సంబంధించి బుధవారం సాయంత్ర వరకు నేరుగా బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేస్తామని ప్రభుత్వం ప్రకించింది. రూ.లక్ష పైబడిన రుణ మాఫీ వచ్చే నెల 15లోపు మాఫీ చేస్తామని ఇప్పటికే ప్రకటించిన ప్రభుత్వం అంతకు ముందే రుణమాఫీ చేసేందుకు కసరత్తు చేస్తోంది. మొదటి దఫా లక్ష లోపు రుణమాఫీ పొందుతున్న వారు భీమారం మండల పరిధిలో 1,076, జైపూర్ మండల పరిధిలో 1,937 మంది ఉన్నారు. రుణమాఫీ పొందుతున్న రైతులతో రైతు వేదికల వద్ద సంబరాలు జరుపుకునేందుకు వ్యవసాయ శాఖ ఏర్పాట్లు చేస్తోంది. రుణమాఫీ పొందుతున్న రైతులు బుధవారం సాయంత్రం రైతు వేదిక వద్దకు రావాలని అధికారులు కోరుతున్నారు.

మాఫీ వచ్చే..పండగ తెచ్చే..!

- నేటి నుంచి అమల్లోకి రుణమాఫీ ప్రక్రియ
- తొలుత రైతుల ఖాతాల్లో రూ.లక్ష వరకు జమ
- ఉమ్మడి జిల్లాలో 6లక్షల మందికి ప్రయోజనం
- ప్రభుత్వ నిర్ణయంతో అన్నదాతల్లో ఆనందం

ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న పంట రుణాల మాఫీకి సమయం రానే వచ్చింది. గురువారం నుంచి ఈ పథకం అమలు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. బ్యాంకుల నుంచి పంట పెట్టుబడి కోసం తీసుకున్న రుణాలు మాఫీ కావడంతో అన్నదాతల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ప్రభుత్వ హామీ మేరకు ఒక్కో రైతు కుటుంబానికి రూ.2లక్షల వరకు రుణం మాఫీ అవుతుండగా.. తొలుత రూ.లక్ష వరకు ఉన్న రుణం ఉన్న వారికి మాఫీ కానుంది. ప్రభుత్వ తాజా నిర్ణయంతో ఉమ్మడి జిల్లాలో రూ.6లక్షల మంది రైతులకు ప్రయోజనం చేకూర్చగా.. సుమారు రూ.3వేల 60కోట్లు మాఫీ కానున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల్లో భాగంగా పొందుపర్చిన ఈ పథకం నేటి నుంచి అమలు కావడంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క కాంగ్రెస్ ఇచ్చిన హామీని నెరవేరుస్తున్నందుకు ఆ పార్టీ శ్రేణుల్లో సైతం సంతోషం వ్యక్తమవుతోంది. సంబరాలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు.



నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

అన్నదాతలు ఆశగా ఎదురుచూసిన రైతు రుణమాఫీ ప్రక్రియ అమలుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో వాగ్దానం చేసిన ఆరు గ్యారెంటీల అమల్లో భాగంగా రైతు రుణమాఫీ చేయాలని భావించింది. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతిలో భాగంగా 200యూనిట్ల ఉచిత విద్యుత్తు, రూ.500లకే గ్యాస్ పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.10లక్షల బీమా సౌకర్యం అమలు చేస్తున్న ప్రభుత్వం మరో హామీని కూడా పట్టాలెక్కించింది. కాంగ్రెస్ అధికారంలో వచ్చిన నాటి నుంచి ఈ రుణమాఫీపై అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం కొనసాగింది. హామీ నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్, రుణమాఫీ చేసి తీరుతామని కాంగ్రెస్ నేతల మధ్య మాటల యుద్ధం కొనసాగింది. తాజాగా కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ అమలు చేసేందుకు నిర్ణయం తీసుకుంది. తొలి విడతలో రూ.లక్ష వరకు ఉన్న రైతుల రుణాలను మాఫీ చేయనున్న ప్రభుత్వం ఆగస్టు 15లోపు రూ.2లక్షల రుణం కలిగిన వారికి కూడా వర్తింపజేసేందుకు సిద్ధమవుతుండటం ఆసక్తి రేపుతోంది.

6లక్షల మందికి ప్రయోజనం

ప్రభుత్వ తాజా నిర్ణయంతో ఉమ్మడి జిల్లాలో సుమారు 6లక్షల మందికి ప్రయోజనం కలుగుతుంది. బ్యాంకుల నుంచి పంట కోసం రూ.2లక్షల వరకు రుణం తీసుకున్న రైతులకు ఈ మాఫీ వర్తించనున్న దృష్ట్యా ఉమ్మడి జిల్లా రైతులకు మేలు జరుగుతుంది. పాస్ పుస్తకం ఆధారంగా మాఫీ వర్తింపజేయనున్నట్లు ప్రభుత్వం చెబుతోంది. ఉమ్మడి జిల్లాలో 6లక్షల మంది రైతులు 17.30లక్షల ఎకరాల్లో పంటలు సాగు చేస్తున్నారు. 2018 డిసెంబర్ 12వ తేదీ నుంచి 2023 డిసెంబర్ 9వ వరకు పంట రుణాలు తీసుకున్న రైతులకు ఈ పథకం వర్తించనుంది. ఆదిలాబాద్ జిల్లాలో 1.17లక్షల మంది రైతులకు ఇది వర్తించగా.. రూ.1030.61కోట్లు మాఫీ కానున్నాయి. కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో 1.19లక్షల మంది రైతులు ఉండగా రూ.722.18కోట్లు, మంచిర్యాల జిల్లాలో 0.94లక్షల మంది రైతులకు గాను రూ.804.22కోట్లు, నిర్మల్ జిల్లాలో 1.20లక్షల మంది రైతులకు రూ.952.39కోట్లు మాఫీ కానున్నాయి. ఆదిలాబాద్ జిల్లాలో లక్ష వరకు రుణం రైతులకు తొలి విడతలో 18739 మందికి మాఫీ కానుందని అధికారులు చెబుతున్నారు.

ఏకకాలంలో రుణమాఫీ చేయాలి : బండి దత్తాత్రి, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా హామీనిచ్చిన ఆరు గ్యారెంటీల అమల్లో భాగంగా చేపడుతున్న రుణమాఫీ ప్రక్రియను విడతల వారీగా కాకుండా ఏకకాలంలో చేయాలి. ముఖ్యంగా రేషన్‌కార్డు ప్రామాణికం కాకుండా పాసు పుస్తకం ఆధారంగా మాఫీ చేయాలి. ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలి.

చాలా సంతోషంగా ఉంది : అవినాష్ బెదోద్కర్, రైతు, కాప్సి



కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతుల పంట రుణాలు మాఫీ చేయడం చాలా సంతోషంగా ఉంది. ఈ సాయం కారణంగా రైతులు మరింత ఉత్సాహంగా వ్యవసాయాన్ని కొనసాగించేందుకు అవకాశం ఉంటుంది. అనేక మంది రైతులకు ప్రయోజనం కలుగుతుంది. హామీని అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు.

ఏకలవ్యుని ఆదర్శాలకు అనుగుణంగా నడుచుకోవాలి

- ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్



నవతెలంగాణ-భైంసా

ఏకలవ్యుని ఆదర్శాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ అన్నారు. బుధవారం పట్టణంలోని నరసింహ నగర్‌లో ఏకలవ్యుని జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గురువులను గౌరవించడం మన సాంప్రదాయమని, గురువు ద్రోణాచార్యునికి తన బొటన వేలిని గురుదక్షిణగా ఇచ్చి చరిత్రలో నిలిచిపోయారని తెలిపారు. ఏకాగ్రతలో ఏకలవ్యుని మించి ఎవరూ లేరన్నారు. ఆయన బాటలో సన్మార్గంలో నడుచుకోవాలన్నారు. ఎరుకల సంఘ భవనానికి నిధులు ఇవ్వడంతో పాటు ఏకలవ్య విగ్రహ ప్రతిష్టాపనకు తన వంతుగా సహకరిస్తానన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏకలవ్యుని పేరిట సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ తోట విజయ్, నాయకులు సోలంకి భీంరావు, బిజెపి పట్టణ అధ్యక్షులు ఎనపోతుల మల్లేష్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు తాలోడ్ శ్రీనివాస్, డాక్టర్ రామకృష్ణగౌడ్, ఎరుకల సంఘం నాయకులు శేషారావ్ పాల్గొన్నారు.

చికిత్సపొందుతూ కార్మికుడు మృతి





నవతెలంగాణ-జైపూర్

వెలిశాల మల్లన్న ఆలయం సమీపంలో ఈ నెల 11న రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సూరం బ్రహ్మారెడ్డి(58) మంగళవారం కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై శ్రీధర్ తెలిపారు. బ్రహ్మారెడ్డి శ్రీరాంపూర్ ఏరియా ఆర్కె-6గనిలో కోల్‌కట్టర్‌గా పని చేస్తూ విధులు ముగించుకుని శ్రీరాంపూర్ నుండి చెన్నూర్ వైపు మోటార్ సైకిల్‌పై ప్రయాణిస్తుండగా చెన్నూర్ నుండి మంచిర్యాల వైపు వస్తున్న ట్రాలీ ఢీకొట్టినట్లు తెలిపారు. ప్రమాదంలో బ్రహ్మారెడ్డి కాళ్ళు విరిగిపోగా తలకు బలమైన గాయాలు కావడంతో ముందుగా రామకృష్ణాపూర్‌లో గల సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సూచనల మేరకు కరీంనగర్ పట్టణంలో గల మెడికవర్ ఆసుపత్రికి తరలించారు. అయినా ఫలితం లేకపోయింది. బ్రహ్మారెడ్డి భీమారం మండలం ఎల్కేశ్వరం గ్రామానికి చెందిన వ్యక్తి. చెన్నూర్ పట్టణం ఆదర్శనగర్‌లో నివాసముంటూ శ్రీరాంపూర్ ఏరియా ఆర్కె-6గని కార్మికుడిగా విధులు నిర్వర్తించేవాడు. మృతునికి భార్య లక్ష్మి, ముగ్గురు కూతుళ్ల ఉన్నారు.

రేపు బీడీ కార్మికుల ధర్నాను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-జన్నారం

ఈ నెల 19న కలెక్టరేట్ ముందు తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు చునార్కారి రాజేష్ అన్నారు. బుధవారం మండలంలోని పలు గ్రామాలలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా రాజేష్, దారిశెట్టి అరుణ మాట్లాడుతూ బీడీ కార్మికులకు చేయూత పథకం కింద రూ.4వేలు ఆంక్షలు లేకుండా ఇవ్వాలని, కనీస వేతనం జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు మేనిఫెస్టోలో బీడీ కార్మికులందరికీ రూ.4వేలు ఇస్తామని హామీ ఇచ్చిందన్నారు. అధికారంలోకొచ్చి ఆరు నెలలు గడిచినా నేటి వరకు అమలు చేయలేదన్నారు. బీడీ పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలి రేట్లు పెంచాల్సిన ప్రభుత్వాలు 14 సంవత్సరాలుగా పెంచడం లేదన్నారు. 19న కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాకు బీడీ కార్మికులందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎం.జ్యోతి, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు మల్లన్న పాల్గొన్నారు.

నెగ్గుతుందా..వీగుతుందా..?

- నేడే మున్సిపల్ వైస్ ఛైర్మన్‌పై అవిశ్వాస సమావేశం
- ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న ప్రధాన పార్టీలు
- వేడెక్కిన ఆదిలాబాద్ మున్సిపల్ రాజకీయం
- రాజకీయ వర్గాల్లో సర్వత్రా ఉత్కంఠ

ఆదిలాబాద్ మున్సిపల్ వైస్ ఛైర్మన్‌పై అవిశ్వాస సమావేశం ప్రక్రియ సమయం రానే వచ్చింది. నేడు ఉదయం 11గంటలకు మున్సిపల్ కార్యాలయంలో ఈ ప్రత్యేక సమావేశం ప్రారంభం కానుంది. తీవ్ర ఉత్కంఠ రేపుతున్న ఈ వ్యవహారానికి నేటితో తెరపడనుంది. ప్రధాన పార్టీలు ఎవరికి వారు ఈ అవిశ్వాసాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ఆదిలాబాద్ రాజకీయాలు వేడెక్కాయి. అవిశ్వాస తీర్మానం నెగ్గుతుందా..వీగిపోతుందా అనే విషయం రాజకీయ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠకు దారితీస్తోంది. ఆదిలాబాద్ జిల్లాలోనూ ఇదే ప్రధాన అంశంగా చర్చలు సాగుతుండటం ఆసక్తి రేపుతోంది. ఇప్పటికే క్యాంపులకు వెళ్లిన ఆయా పార్టీలకు చెందిన కౌన్సిలర్లు నేటి ఉదయం జిల్లా కేంద్రానికి తిరిగి వచ్చి ఈ సమావేశంలో పాల్గొనున్నారు. ఈ నేపథ్యంలో ఎవరు ఎటువైపు మొగ్గుచూపుతారోనని సర్వత్రా ఉత్కంఠ రేపుతోంది.



నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ఆదిలాబాద్ పురపాలక రాజకీయం ఆసక్తికరంగా మారుతోంది. బీఆర్ఎస్ తరపున కౌన్సిలర్‌గా గెలిచి వైస్ ఛైర్మన్‌గా పదవిలో కొనసాగుతున్న జహీర్‌రంజానీ ఇటీవల అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో ఆయన్ను పదవి నుంచి దింపేసేందుకు బీఆర్ఎస్, బీజేపీలు నిర్ణయించాయి. ఆయనపై అవిశ్వాస తీర్మాణం ప్రవేశపెట్టేందుకు బీఆర్ఎస్, బీజేపీకి చెందిన కౌన్సిలర్లు 33మంది సంతకాలతో జిల్లా కలెక్టర్‌కు తీర్మాణం ప్రతిని అందించారు. దీంతో జిల్లా కలెక్టర్ ఈ నెల 18న అవిశ్వాస తీర్మాన సమావేశానికి తేదీ ఖరారు చేశారు. అవిశ్వాసం నెగ్గి వైస్ ఛైర్మెన్‌ను పదవి నుంచి దించేందుకు బీఆర్ఎస్, బీజేపీలు ప్రయత్నం చేయగా.. అవిశ్వాసం వీగిపోయేలా కాంగ్రెస్ అదే పట్టుదలతో ఉంది. ఈ వ్యవహారాన్ని మూడు ప్రధాన పార్టీలు ఎవరికి వారు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం ఆసక్తి రేపుతోంది. కౌన్సిలర్లను కాపాడుకోవడంలోనూ ప్రధాన పార్టీలు దృష్టిసారించడం చర్చనీయాంశంగా మారింది. వారం రోజుల క్రితమే బీఆర్ఎస్ కౌన్సిలర్లు క్యాంపునకు వెళ్లగా.. బీజేపీ, కౌన్సిలర్లు కూడా ఇటీవల శిబిరాలకు తరలివెళ్లడం చర్చనీయాంశంగా మారింది. వీరంతా సమావేశంలో పాల్గొనేందుకు గురువారం ఉదయం జిల్లా కేంద్రానికి రానున్నారు.

సర్వత్రా ఉత్కంఠ..!

పురపాలక ఉపాధ్యక్షుడిపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మాణం నెగ్గుతుందా..వీగిపోతుందా అనే అంశం జిల్లావ్యాప్తంగా హాట్‌టాపిక్‌గా మారింది. ఆదిలాబాద్ మున్సిపాలిటిలో 49వార్డులు ఉండగా ఇందులో 24మంది బీఆర్ఎస్ కౌన్సిలర్లు, 11మంది బీజేపీ, కాంగ్రెస్ 05, ఎంఐఎం 05మంది, స్వతంత్ర కౌన్సిలర్లు మరో నలుగురు విజయం సాధించారు. ఇందులో వివిధ పార్టీలకు చెందిన కొందరు కౌన్సిలర్లు కాంగ్రెస్‌లో చేరారు. కానీ ఇద్దరు కాంగ్రెస్‌కు చెందిన కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మాన కాపీపై సంతకం చేసిన వారు ఉండగా.. మరో ముగ్గురు కౌన్సిలర్లు కాంగ్రెస్ నుంచి తిరిగి బీఆర్ఎస్ గూటికి చేరుకున్నారు. ప్రస్తుతం కాంగ్రెస్‌కు 13మంది కౌన్సిలర్లు ఉండగా ఎంఐఎంకు చెందిన ముగ్గురు కౌన్సిలర్లు తటస్థంగా ఉండనున్నట్లు తెలిసింది. మరోపక్క బీఆర్ఎస్‌కు 19మంది, బీజేపీకి ఎమ్మెల్యేను కలుపుకొంటే 10మంది, కాంగ్రెస్ నుంచి సంతకాలు చేసిన వారు ఇద్దరు, కాంగ్రెస్ నుంచి తిరిగి బీఆర్ఎస్ శిబిరానికి వచ్చిన ముగ్గురు కౌన్సిలర్లతో ప్రస్తుతం వీరి సంఖ్య 34కి చేరినట్లు తెలిసింది. అవిశ్వాసం నెగ్గాలంటే 33మంది సభ్యుల బలం ఉంటే సరిపోతుందని అధికారవర్గాలు చెబుతున్నాయి. ఎవరు ఎటు వైపు మద్దతు తెలుపుతారనే విషయమై రాజకీయవర్గాల్లో ఆసక్తికరంగా మారుతోంది. ఉదయం 11గంటలకు నిర్వహించే ఈ సమావేశానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు చెబుతున్నారు.

నాలుగు నెలల్లో అందుబాటులోకి నైనీ బొగ్గు

- ప్రభుత్వ ప్రతిష్టతను పెంపొందించే విధంగా మైనింగ్ చేపట్టాలి
- నిర్వాసిత గ్రామాలకు మెరుగైన ఆర్అండ్ఆర్ ప్యాకేజీ చెల్లించాలి
- ఎనర్జీ సెక్రటరీ, సింగరేణీ సీఎండీ, స్పెషల్ సెక్రటరీలతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



సింగరేణి అధికారులతో సమావేశమైన డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క

నవతెలంగాణ-జైపూర్

135 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన సింగరేణి సంస్థ మొదటిసారి తెలంగాణ నుండి ఒడిశాలో బొగ్గు ఉత్పత్తిని ప్రారంభించబోతోంది. మరో నాల్గు నెలల్లో ఒడిశా నైనీ బొగ్గు బ్లాకు నుండి ఉత్పత్తి ప్రారంభించడానికి సింగరేణి యాజమాన్యం సమాయత్తమైంది. ఇటీవల ఒడిశాలో పర్యటించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అక్కడి ముఖ్యమంత్రిని కలిసి కీలక అంశాలపై చర్చించి నైనీ బొగ్గు తవ్వకాలకు ప్రభుత్వ పరంగా సహకరించాలని కోరారు.. ఈ క్రమంలో మంగళవారం సచివాలయంలో ఇందన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, సింగరేణి సీఎండీ బలరామ్, స్పెషల్ సెక్రటరీ కృష్ణభాస్కర్, ఇంధన శాఖ ఓఎస్డీ సురేందర్‌రెడ్డి, జీఎం కోఆర్డినేషన్ దేవేందర్ ఇతర అధికారులతో సుదీర్ఘంగా సమీక్షించారు. సింగరేణి సంస్థకు ఒడిశాలో కేటాయించిన నైనీ బొగ్గు బ్లాక్‌కు సంబంధించి మిగిలిన పనులు వేగవంతంగా పూర్తి చేసి నాలుగు నెలల్లో ఉత్పత్తి ప్రారంభించే విధంగా పని చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. తొలిసారి తెలంగాణ వెలుపల చేపడుతున్న ప్రాజెక్టు అని గుర్తు చేస్తూ ప్రభుత్వరంగ సంస్థ అయిన సింగరేణి ప్రభుత్వ ప్రతిష్టను పెంచేవిధంగా మైనింగ్ చేట్టాలని, స్థానికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు. నైనీ బొగ్గు బ్లాకుకు ఇప్పటి వరకు అన్ని అనుమతులు లభించిన నేపథ్యంలో సింగరేణికి ఆ రాష్ట్ర అటవీశాఖ ద్వారా బదలాయించిన 783.27 హెక్టార్ల అటవీ స్థలంలో చెట్ల లెక్కింపు, వాటి తొలగింపు, తదుపరి ఆ స్థలం అప్పగింతపై ఒడిశా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినందున ఆ రాష్ట్ర అటవీశాఖతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ పనుల పూర్తికి చొరవ చూపాలని సూచించారు. ఇందుకోసం నైనీ జనరల్ మేనేజర్‌కు బాధ్యతలు అప్పగించాలని తెలిపారు. అక్కడి ఏకైక నిర్వాసిత గ్రామ ప్రజలతో స్థానిక చెండిపడ ఎమ్మెల్యే అగస్తి బెహరా, స్థానిక ప్రజాప్రతినిధులతో చర్చించిన విధంగా స్థానికులకు పునరావాస పథకం, కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమాలు, గ్రామ యువతకు ఉపాధి అవకాశాలపై తగిన ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా అక్కడి ముఖ్యమంత్రి అంగీకరించిన విధంగా జరపడా నుండి చెండిపడ వరకు గల ప్రస్తుత రోడ్డును విస్తరించడం, బలోపేతం చేయడం లాంటి పనులు ఆ రాష్ట్ర ఆర్అండ్‌బీ శాఖ సమన్వయం చేస్తూ పూర్తి చేయాలని సూచించారు. హైటెన్షన్ విద్యుత్ లైన్‌ను వెంటనే నిర్మించడం, పునరావాస, నష్టపరిహారం అంశాలపై అధికారులతో సమావేశమై పూర్తి చేయాలని పేర్కొన్నారు.

గ్రామ అభివృద్ధికి నిధులు ఇవ్వండి

నవతెలంగాణ-భైంసా

మండలంలోని దేగాం గ్రామస్తులు విడిసి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్‌ను బుధవారం కలిశారు. దేగాం హైస్కూల్, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రాలతో కలిపి నాలుగు వందల మంది విద్యార్థులు ఉన్నారని, వారికి తాగునీటికి ఇబ్బంది ఎదురవుతోందని ఎమ్మెల్యేకు తెలిపారు. దీనికి వెంటనే బోరుబావి వేసేందుకు చర్యలు చేపట్టారు. అదే విధంగా గ్రామంలో రోడ్లు, ఇతరాత్ర పనుల విషయమై చర్చించారు. సమావేశంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గంగారాం, ఉపాధ్యక్షులు లక్కడి ఆనంద్, శివాజీ, కోశాధికారి చంద్రకాంత్ పటేల్, పోతయ్య, బిజెపి మహిళా మోర్చా అసెంబ్లీ కో కన్వీనర్ సిరం సుష్మారెడ్డి, నాయకులు కిష్టన్న, మాజీ ఉప సర్పంచ్ ఎల్లప్ప, గంగాధర్, రామకృష్ణ, లింగన్న పాల్గొన్నారు.



లోకేశ్వరంలో ఘనంగా మొహర్రం

నవతెలంగాణ - లోకేశ్వరం

మండల కేంద్రంలో బుధవారం మొహరం పండుగను గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ముందుగా నూతన వస్త్రాలు, వివిధ రకాల పూలు, రంగురంగుల కాగితాలతో పీరీలను అలంకరించారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి మలీద ముద్దలు నైవేద్యంగా సమర్పించారు. అనంతరం పీరీలను ప్రధాన వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఇంటిల్లిపాది ముడుపులు చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్-నిర్మల్
గురువారం | జులై 18, 2024 | www.navatelangana.com

సీఎం ప్రకటన హర్షణీయం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



ఆర్‌ఎంపీ, పీఎంపీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించడం హర్షణీయమని ఆర్‌ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ సొసైటీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భీముడు, సీపెల్లి నర్సిములు అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆర్‌ఎంపీ, పీఎంపీలకు ట్రైనింగ్ ఇచ్చి సర్టిఫికెట్స్ ఇవ్వాలన్న డిమాండ్ ఎప్పటి నుండో ఉందని, దానిపై అధ్యయనం చేసి ఉత్తర్వులు జారీ చేసే అంశాన్ని పరిశీలించాలని కలెక్టర్ల మీటింగ్‌లో ప్రస్తావించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే అర్ధాంతరంగా ఆగిపోయిన కమ్యూనిటీ పారామెడిక్స్ ట్రైనింగ్ పునఃప్రారంభానికి కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షుడితో పాటు కార్యవర్గానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో అసోసియేషన్ సభ్యులు లక్ష్మణ్, కిరణ్ కుమార్, రమణ, సాధిక్ బాబా ఉన్నారు.

20న తల్లిదండ్రుల సమావేశాలు

నవతెలంగాణ-నిర్మల్

రాష్ట్ర పథక సంచాలకులు, సమగ్ర శిక్ష ఉత్తర్వుల మేరకు ఈనెల 20ఎన ప్రభుత్వ, స్థానిక సంస్థల యాజమాన్య పాఠశాలల్లో తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించాలని డీఈఓ రవీందర్ రెడ్డి ప్రకటనలు పేర్కొన్నారు. ఈ సమావేశాలను ప్రతి నెల మూడో శనివారం నిర్వహించడం జరుగుతుందని, ఈ విద్యా సంవత్సరంలో జరుగుతున్న రెండవ తల్లిదండ్రుల సమావేశంను జూలై 20న అన్ని పాఠశాలలో నిర్వహించాలని సూచించారు. సమావేశం నిర్వహణ, హాజరు వివరాలను స్కూల్ ఎడ్యుకేషన్ యాప్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ఈ తల్లిదండ్రుల సమావేశాలను మండల విద్యాధికారులు, జిల్లా కోఆర్డినేటర్లు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షించాలన్నారు.

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం గడువు పెంపు

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కారం-2024 నామినేషన్స్ గడువును ఈ నెల 21వ తేది వరకు పొడిగించినట్టు డీఈఓ రవీందర్ రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉపాధ్యాయులు ఆన్‌లైన్‌లో దరఖాస్తున్‌లో గడువులోగా సొంతంగా చేసుకోవాలన్నారు. వివరాలకు సరైన పత్రాలను జతపరిచి, రెండు కాపీలను జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఈనెల 22లోగా ఇవ్వాలన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి



నవతెలంగాణ-నార్నూర్

మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్‌లో ఉన్న ఆరు నెలల బిల్లులు చెల్లించాలని మధ్యాహ్న భోజన కార్మిక సంఘం రాష్ట్ర సభ్యుడు జాడే నాందేవ్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన కార్మికులతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించడంతో పాటు కార్మికుల పెండింగ్ బిల్లులు, కోడిగుడ్ల బిల్లులు చెల్లించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మధ్యాహ్న భోజన కార్మికులకు వంట సరుకులు, కోడిగుడ్లు, నిత్యావసర సరుకులు సరఫరా చేయాలన్నారు. కార్మికులు అప్పులు చేసి పిల్లలకు పౌష్టికాహారం పెడుతున్నారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస గౌరవ వేతనం రూ. పదివేలు పెంచుతామని హామీ ఇచ్చారని, దాన్ని అమలు చేయాలన్నారు. ఇందులో కార్మికులు తయాబాయి, శివ బాయి, జైతు బాయి, సులోచన, రాము ఉన్నారు.

చినుకు పడితే అంతే...



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

మండలంలోని అంజి రోడ్డు, ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లే రోడ్లు వర్షాకాలంలో చినుకు పడితే చాలు బురద మయంగా మారుతున్నాయి. మేజర్ గ్రామ పంచాయతీలో సట్వాజీ గూడకు వెళ్లే రహదారి కూడా ఇలానే ఉంది. నిత్యం వివిధ పనుల నిమిత్తం తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయానికి పదుల సంఖ్యలో ప్రజలు వెళ్తుంటారు. అయితే వర్షాకాలం వస్తే చాలు ప్రజలు బురదతో నానా ఇబ్బందులు పడుతున్నారు. కార్యాలయానికి వెళ్లే ప్రధాన రోడ్డు పక్కనే గుంతలతో పాటు చిత్తడిగా, బురదమయంగా మారడంతో అటు ప్రజలు ఇటు ప్రభుత్వ ఉద్యోగులు నానా అవస్థలు పడుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. నిత్యం అధికారులు ఇదే దారిన రాకపోకలు సాగిస్తున్నారు. అయిన మరమ్మత్తులు మాత్రం చేపట్టడం లేదనే ఆరోపణలున్నాయి. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు దృష్టిసారించాలని మండల వాసులు పేర్కొంటున్నారు.

చెట్లే జీవనాధారం



నవతెలంగాణ-నార్నూర్

పర్యావరణ పరిరక్షణకు చెట్లే జీవనాధారమని మాజీ సర్పంచ్ దిగాంబర్, ఉద్యోగ యూనియన్ సభ్యులు వసంత్ రావ్ అన్నారు. బుధవారం మండలంలోని కొత్తపెల్లి(హెచ్) గ్రామంలో ఖాళీ ప్రదేశంలో ఉద్యోగస్తుల ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటి రక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. చెట్ల వల్ల కలిగే ఉపయోగాలను వివరించారు. కార్యక్రమంలో ఉద్యోగులు కిరణ్, అరవింద్, నరేష్, గ్రామ పెద్దలు ఠాకూర్ నాయక్ పాల్గొన్నారు.

రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌ను కలిసిన అరుణ్

నవతెలంగాణ-బోథ్



తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా నియమితులైన నేరెళ్ళ శారదను హైదరాబాద్‌లోని బుద్ధ భవన్‌లో బాధ్యతలు చేపట్టిన అనంతరం మండలంలోని సోనాల గ్రామానికి చెందిన ఏఐసీసీ విచార్ విభాగ్ తెలంగాణ రాష్ట్ర కో ఆర్డినేటర్ తుల అరుణ్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు. చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించినందుకు సన్మానించారు. కార్యక్రమంలో పీసీసీ ఎన్నారై విభాగం కన్వీనర్ మంద భీంరెడ్డి పాల్గొన్నారు.

నేడు రైతు వేదికలో రుణమాఫీ సంబరాలు

చింతలమానేపల్లి : లక్షలోపు రుణాలు మాఫీ ప్రారంభ సంబరాలు, మండలంలోని బాలాజీ అనుకోడా రైతు వేదికలో ఉంటాయని మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ తెలిపారు. గురువారం మధ్యాహ్నం 3 గంటలకు సీఎం నేరుగా రుణమాఫీ లాంచనంగా ప్రారంభం, లబ్ధిదారులతో ముఖాముఖి ఉంటుందన్నారు. రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రుణమాఫీ రైతుల ఖాతాలకు నేరుగా డబ్బులు జమ చేయడం జరగనుందని తెలిపారు. రుణమాఫీ డబ్బులు విడుదలైన రోజునే రైతు వేదికల్లో రుణమాఫీ లబ్ధిదారులతో సంబరాలు జరుపుకోనున్నారన్నారు. మండలంలోని రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.


అందని గృహజ్యోతి రాయితీ

- కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న జనం



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

కాంగ్రెస్ ఎన్నికలో ఇచ్చిన హామీ ప్రకారం ఐదు గ్యారంటీ పథకాల్లో గృహజ్యోతి పథకం ఒకటి. ఈ పథకం కింద 200 యూనిట్లలోపు విద్యుత్ బిల్లును ఉచితంగా అందజేస్తోంది. ఈ పథకాలకు ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తులను స్వీకరించింది. ప్రజలు కూడా తమ మీటర్ల నంబర్లను రాసి ఇచ్చారు. ఇదంతా బాగానే ఉన్నా సమర్పించిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేయడంలో భారీగా తప్పిదాలు జరిగాయి. దీంతో వినియోగదారులకు విద్యుత్ రాయితీ అందడం లేదని ఆందోళన చెందుతున్నారు. దీంతో రాయితీ పొందని వారికి విద్యుత్ శాఖ అధికారులు నెలనెల బిల్లును అందిస్తున్నారు. మండలంలోని ఫడ్ రాజు, కాంబలే ప్రభావతి, శంకర్ గూడకు చెందిన లక్ష్మీ కాంత్‌కు గృహజ్యోతి పథకం కింద రాయితీ రాకా పోవడంతో మండల కేంద్రంలో కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. అధికారులు ఆన్‌లైన్‌లో సరి చూడగ కొందరి పేర్లు నమోదు కాలేదని తెలిసింది. మీటర్ నంబర్ నమోదు చేయలేదని చెబుతున్నారని వినియోగదారులు పేర్కొంటున్నారు. పొరపాట్లను సరిచేయాల్సిన అధికారులు మాత్రం తామేమీ చేయలేమని, పై అధికారుల నుంచి



తమకెలాంటి ఎడిట్ ఆప్షన్ రాలేదని సమాధానం చెబుతున్నారు. దీంతో రాయితీ అందని లబ్ధిదారులు ఎవరికి చెప్పాలో తెలియక అయోమయానికి గురవుతున్నారు. పైన తెలిపిన బాధితులు కొందరు మాత్రమే. ఇలాంటి రాయితీ అందని వినియోగదారులు మండలంలో పదుల సంఖ్యలో ఉన్నారు. తప్పులను సరవించి పేదలకు పథకం వర్తించేల చూడాలి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు గృహజ్యోతి వినియోగదారుల సమస్యలను పరిష్కరించాలని బాధితులు కోరుతున్నారు.

అవిశ్వాసం నేపథ్యంలో కాంగ్రెస్ విప్ జారీ

- కౌన్సిలర్ల ఇంటి గోడలపై అతికించిన నోటీసులు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ మున్సిపల్ వైస్ చైర్మెన్ జహీర్ రంజానీపై అవిశ్వాసం నేపథ్యంలో మూడు రాజకీయ పార్టీలకు చెందిన నేతలు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే కౌన్సిల్ సభ్యులు చేజారిపోకుండా ఉండేందుకుగాను వారిని శిబిరాలకు తరలించగా అవిశ్వాసంపై ఎలాగైనా పైచేయి సాధించాలనే ధృడ సంకల్పంతో ఎవరి ప్రయత్నాల్లో వారున్నారు. ఈ నెల 18న బల్దియా కార్యాలయంలో జరగనున్న అవిశ్వాస తీర్మాణ సమావేశానికి తప్పకుండా హాజరై మద్దతు తెలపాలని రాజకీయ పార్టీలు తమ కౌన్సిల్ సభ్యులకు విప్‌లు జారీ చేశాయి. ఇందులో భాగంగా కాంగ్రెస్‌కి సంబంధించి పట్టణ అధ్యక్షుడు గుడిపెల్లి నగేష్‌కు ఈ విప్ అధికారం బాధ్యతలను అప్పగించారు. ఈ మేరకు కాంగ్రెస్ నుంచి విజయం సాధించిన కౌన్సిలర్లు బడాల సుజాత, అంబకంటి అశోక్, దర్శనాల లక్ష్మణ్, రేష్మ, విజయ్ నివాస గృహాల వద్దకు ఈ విప్ నోటీసులు అందించేందుకు వెళ్లగా అందుబాటులో లేకపోవడంతో వారి ఇంటిగోడలకు వాటిని అతికించారు. పట్టణంలో మొత్తం 49 వార్డులు ఉండగా బీఆర్‌ఎస్ నుంచి 24 మంది, బీజేపీ నుంచి 11 మంది, కాంగ్రెస్ నుంచి ఐదుగురు, ఎంఐఎం నుంచి ఐదుగురు, నలుగురు స్వతంత్రులు గెలుపొందారు. అయితే కౌన్సిల్ సభ్యులు పార్టీల మార్పుతో సంఖ్యాబలం తారుమారైపోయింది. బీఆర్‌ఎస్ ఇదివరకే విప్ అస్త్రాన్ని ప్రయోగించగా తాజాగా కాంగ్రెస్ సైతం అదేబాటలో పయనిస్తోంది. విచిత్రమేమిటంటే ప్రస్తుతం అవిశ్వాసం ఎదుర్కొంటున్న మున్సిపల్ వైస్ చైర్మెన్ జహీర్ రంజాని సైతం ఇటీవల కాంగ్రెస్ గూటికి చేరారు. దాదాపు పది మంది కౌన్సిలర్లు సైతం హస్తం కండువాలు కప్పుకున్నారు. వారంతా ఇప్పుడు క్యాంపులో ఉన్నారు.

జీపీ కార్మికుల బకాయిల విడుదల హర్షణీయం

- ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు రాజేష్

నవతెలంగాణ-ఖానాపూర్

రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికుల పెండింగ్ బకాయిలు విడుదల చేయడం హర్షనీయమని భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్‌టీయూ) జిల్లా అధ్యక్షులు సునారికారి రాజేష్ అన్నారు. బుధవారం పట్టణంలోని విశ్రాంతి భవనంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులందరినీ యుద్ధ ప్రాతిపదికన క్రమ బద్ధీకరించాలని, పీఎఫ్, ఈఎస్ఐలను వర్తింపజేయాలని కోరారు. కేసీఆర్ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె చేసిన నిర్లక్ష్యం వహించిందని ఆరోపించారు. సమ్మె సందర్భంగా కాంగ్రెస్ పంచాయతీ కార్మికులకు సంపూర్ణ మద్దతు పలికి అధికారం చేపట్టగానే సమస్యలు పరిష్కరిస్తామని మాట ఇచ్చిందని గుర్తు చేశారు. సమావేశంలో ఐఎఫ్‌టీయూ



జిల్లా సహాయ కార్యదర్శి దుర్గం లింగన్న, డివిజన్ నాయకులు మలవత్ జేవింథ్, మద్దినేని చిన్న రాజన్న, ముంజం దేవేందర్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా కరాటే ఎంపిక పోటీలు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

కరాటే ఆత్మరక్షణతో పాటు శరీర ఎదుగుదలకు ఉపయోగపడుతుందని జిల్లా గిరిజన క్రీడల అభివృద్ధి అధికారి పార్థసారథి అన్నారు. బుధవారం ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో సహ తైక్వాండో క్లబ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి తైక్వాండో చాంపియన్‌షిప్ పోటీలను నిర్వహించారు. దీనికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా గిరిజన క్రీడల అభివృద్ధి అధికారి పార్థసారథి మాట్లాడుతూ క్రీడాలు శరీరక దారుఢ్యంలో ముఖ్య పాత్ర పోశిస్తాయన్నారు. కరాటే ఆత్మరణే కాకుండా శరీర ఎదుగుదల ఉంటుందని పేర్కొన్నారు. పిల్లలు నచ్చిన ఏదైనా ఒక ఆటను ఎంచుకొని సాధన చేస్తు రాణించాలని సూచించారు. పేదరికంలో ఉన్నామని నిరుత్సహ పడకుండా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. నేడు ఎంతో మంది క్రీడాకారులు పేదరికం నుంచే వచ్చిన వారని తెలిపారు. క్రీడాల ద్వారా వచ్చిన సర్టిఫికెట్‌లు భవిష్యత్తులో ఉద్యోగ, విద్య అవకాశాలకు ఉపయోగపడుతాయని తెలిపారు. సహ తైక్వాండో క్లబ్ ఆధ్వర్యంలో పోటీలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. పేద విద్యార్థులకు ఉచితంగా శిక్షణ అందించాలని కోరారు. క్యాడెట్స్ ఉత్సహంగా పోటీల్లో పాల్గొనాలని అన్నారు. అనంతరం క్లబ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అన్నారపు విరేష్ మాట్లాడుతూ క్రీడల అధికారి పార్థసారథి సహకారం వల్లే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆటల్లో ఉత్సహం ఉన్న పేద విద్యార్థులకు తమ సంఘం ఆధ్వర్యంలో ఉచితంగా శిక్షణ ఇవ్వడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అలాంటి విద్యార్థులు ఎవరైనా ఉంటే తమను సంప్రదించాలని కోరారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబర్చిన క్యాడెట్లకు ఈ నెల 19 నుంచి 21 వరకు మంచిర్యాలలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. కార్యక్రమంలో సహ తైక్వాండో క్లబ్ అధ్యక్షుడు శివప్రసాద్, సహాయ కార్యదర్శి తెలంగ్ అజయ్ కుమార్, కోశాధికారి కన్నె మాధవి, కోచ్ గోంగలి శివప్రసాద్ పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చడంలో సీఎం విఫలం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల నెరవేర్చడంలో సీఎం రేవంత్ రెడ్డి విఫలమయ్యారని ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆరోపించారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రూరల్ మండలం యాపల్‌గూడ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లకు చెందిన నాయకులు బీజేపీలో చేరాగ ఎమ్మెల్యే వారికి పార్టీ కండువ కప్పి ఆహ్వానించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సుపరిపాలన చూసి బీజేపీలో చేరడానికి ముందుకొస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే విన్నవించగా వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మైసమ్మ తల్లి ఆలయం అభివృద్ధికి తనవంతు సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. సమస్యలు తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేల అధికారులకు



తెలియజేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు సంతోష్, దత్తు, నరేష్, శ్రీకాంత్, ప్యాలపు లస్మారెడ్డి, ఆవుల దేవన్న, సాకలి నరసింహులు, గిరిగామా పోచన్న, కటకం ఉన్నారు.

'భీమేశ్ కవిత్వం సామాజిక పరమైనది'



నవతెలంగాణ-నిర్మల్

పోలీస్ భీమేశ్ కవిత్వం సామాజిక పరమైనదని కవులు, కళాకారులు అన్నారు. తెలంగాణ రచయితల వేదిక ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన అభినందన సభలో మాట్లాడారు. భీమేశ్ రచించిన 'స్వేచ్ఛకు సంకెళ్లు' మొదటి పుస్తకానికి రాష్ట్ర సాహితీ యువ పురస్కారం లభించటం అభినందనీయమన్నారు. భీమేశ్ యువకవిగా, చిత్రకారుడిగా, శిల్పిగా, సమాజంలో రాణించడం సంతోకరమైన విషయమన్నారు. యువకవి రాష్ట్ర పురస్కార గ్రహీత పోలీస్ భీమేశ్ మాట్లాడుతూ నిర్మల్ జిల్లా కవులతో మంచి స్నేహం వల్ల కవిత్వం రచించినానని తెలిపారు. అనంతరం పోలీస్ భీమేశ్‌ను శాలువ, పూలమాలతో సత్కరించి జ్ఞాపిక, ప్రశంసా పత్రం అందించారు. కార్యక్రమంలో తెలంగాణ రచయితల వేదిక జిల్లా అధ్యక్షులు నేరెళ్ళ హన్మంతు, ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, డా. కావేరి ఫౌండేషన్ చైర్మన్ డా. అప్పాల చక్రధారి, కవులు డా.దామెర రాములు, డా.ఉప్పు కృష్ణం రాజు, పత్తి శివప్రసాద్, అంబటి నారాయణ, మునిమడుగుల రాజారావు, తుమ్మల దేవరావు, కామారపు జగదీశ్వర్, భిక్షపతి నాయక్, దీపక్, వెంకట్ రావు పాల్గొన్నారు.

26 నుంచి ఫొటోట్రేడ్ ఎక్స్‌పో



నవతెలంగాణ- ఖానాపూర్

నిర్మల్ జిల్లా ఫొటో, వీడియో గ్రాఫర్‌ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 26,27,28 తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించే ఫొటో ట్రేడ్ ఎక్స పో కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆ సంఘం అధ్యక్షులు ఐట్ల ప్రవీణ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతామణి శ్రీనివాస కృష్ణ కోరారు. బుధవారం పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో సీనియర్ ఫొటోగ్రాఫర్ పడిగెల కాశీనాథ్, జిల్లా కుటుంబ భరోసా ఇన్‌చార్జీ గంగాధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సగ్గం వంశీ, ఖానాపూర్ మండల అధ్యక్షులు గుగ్గిళ్ల ఎల్లయ్య, ఉపాధ్యక్షులు పెద్ది నర్సయ్య, కోశాధికారి జంజిరాల రాజేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలిగేటి మల్లేష్, కోర్ కమిటి అధ్యక్షులు లవకుమార్, దోనకంటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

కిష్టపూర్‌లో గ్రామసభ



నవతెలంగాణ-లోకేశ్వరం

మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో బుధవారం గ్రామీణ ఉపాధి హామీ సామాజిక తనిఖీలో భాగంగా గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హాలో జరిగిన పనుల గురించి వివరాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్పీ సురేందర్ బాబు, డీఆర్పీ రాజేశ్వర్, గ్రామ ప్రత్యేక అధికారి వెంకట రమేశ్ పంచాయతీ కార్యదర్శి సాయి, ఏపీఓ జగన్, ఈసీ అనిల్, టీఏ శారద, ఎఫ్ఎ అంబకంటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

పెండింగ్ డీఏలను విడుదల చేయాలి

నవతెలంగాణ-ఉట్నూర్

పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేయాలని తపాస్ జిల్లా అధ్యక్షుడు సునీల్ డిమాండ్ చేశారు. బుధవారం పాత ఉట్నూర్‌లో సంఘం మండల సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ పెండింగ్ డీఏలతో పాటు బదిలీ ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలన్నారు. ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ విధులు నిర్వర్తిస్తున్నా పీఈటీ తెలుగు, హిందీ పండిత్‌లను అప్‌గ్రేడ్ చేసి బాలిక పాఠశాలలో 50 సంవత్సరం కలిగి ఉన్న ఉపాధ్యాయులను నియమించాలన్నారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వలభోజ్జు, మండల అధ్యక్షుడు పవార్ వినోద్, జిల్లా నాయకులు నారాయణ్, మనోజ్ రెడ్డి, రాజ్ కుమార్, రవీందర్, అరుణ్ సింగ్, కిరణ్, శ్రీనివాస్, కృష్ణ, రాజేష్ పాల్గొన్నారు.

ఘనంగా మొహరం పండుగ



నవతెలంగాణ-నార్నూర్

మండలంలోని ఆయా గ్రామాల్లో బుధవారం మొహర్రం పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాంజ్రీ, సుంగాపూర్ తదితర గ్రామాల్లో సవారీ డొల్ల ఉత్సవాలను నిర్వహించారు. పీరిలను గ్రామంలో ఊరేగించగా భక్తులు తమ మొక్కులను చెల్లించారు. కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షుడు తుంరం సంతోష్, పెందూర్ మనోహర్ పటేల్, మడావి శేకు దేవారి పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి : మొహర్రం పండగను ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. మండలంలోని దేవాపూర్, ధనోర, ముత్నూర్, ఇంద్రవెల్లితో పాటు వివిధ గ్రామాల్లో భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు.

నిషేధిత గుట్కా పట్టివేత

నవతెలంగాణ-వాంకిడి

మహారాష్ట్ర నుండి ఆసిఫాబాద్ పట్టణానికి అక్రమంగా తరలిస్తున్న నిషేధిత గుట్కాను పోలీసులు పట్టుకొని నిందితుడిపై కేసు నమోదు చేశారు. బుధవారం ఎస్ఐ సాగర్ తెలిపిన వివరాల ప్రకారం వాంకిడికి చెందిన షాహిద్ మహారాష్ట్ర నుండి వాంకిడి వైపు తన ఆటో(టీఎస్ 20 టీ 4513)లో వస్తుండగా పోలీసులకు అనుమానస్పదంగా కనిపించడంతో తనిఖీ చేశారు. అందులో 30 గుట్కా బ్యాగులు లభించాయి. అందులో ఒక్కొక్క బ్యాగులో 40 మజా డబ్బాలున్నాయి. పట్టుబడిన వాటి విలువ సుమారు రూ.11.22 లక్షలుంటుందని ఎస్ఐ తెలిపారు. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టి కేసు నమోదు చేసినట్టు తెలిపారు. నిషేదిత గుట్కా విక్రయించిన రవాణ చేసిన చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండలంలో పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేస్తున్నామని తెలిపారు. అసాంఘిక కార్యకాలపాల సమాచారం ఉంటే తెలియజేయాలని, వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. తనిఖీలో ఏఎస్ఐ పోశెట్టి, హెడ్ కానిస్టేబుల్ శ్యాంరావు, కానిస్టేబుల్ దుర్గా ప్రసాద్, సిబ్బంది ఉన్నారు.

రుణమాఫీపై రైతుల ఆందోళన

- మండలంలో 1653 మంది రైతులే పేర్లు

నవతెలంగాణ-బెజ్జూర్

రెండు లక్షల రుణమాఫీ చేస్తానని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. అయితే ఈనెల 18 నుండి రైతుల ఖాతాలో లక్షలోపు రుణమున్న రైతుల ఖాతాలో డబ్బులు జమ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అందుకు సంబంధించిన జాబితాను సంబంధిత అధికారులు విడుదల చేశారు. బెజ్జూర్ మండలంలో నాలుగు క్లస్టర్లకు సంబంధించి 1653 మంది రైతులు రుణమాఫీకి అర్హులైనట్లు జాబితా విడుదలైంది. దీంతో కొంతమంది రైతులు ఆందోళన చెందుతున్నారు. రూ. 50, రూ.40, రూ.30 వేల రుణాలు తీసుకున్న రైతుల పేర్లు కూడా ఈ జాబితాలో రాకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం విడుదల చేసిన జాబితాలో ఇది కేవలం రూ.లక్ష రుణమాఫీ లక్షలు లేదా రూ.2 లక్షల రుణమాఫీ జాబితానాన్ని తేల్చుకోలేక రైతులు ఆందోళన చెందుతున్నారు. దీనిపై గురువారం వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు స్పష్టమైన జాబితాను తెలియజేయాలని రైతులు కోరుతున్నారు.

వెల్గీ ఆశ్రమ పాఠశాలలో దోమల మందుల పిచికారి



నవతెలంగాణ-వాంకిడి

మండలంలోని వెల్గీ గ్రామంలోని ఆశ్రమ పాఠశాలలో దోమల మందు పిచికారి చేశారు. ఐఆర్ఎస్ ఏసీఎం ఐదు శాతం గల బైలార్వా పిచికారి చేసినట్టు ఆరోగ్య విస్తరణ అధికారి రవిదాస్ తెలిపారు. పాఠశాలలోని విద్యార్థులకు ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. పాఠశాల పరిసరాలలో పిచికారి చేయడంతో పాటు విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసర ప్రాంతాల పరిశుభ్రత తదితర అంశాల గురించి వివరించారు. కార్యక్రమంలో హెచ్ఈఓ మారుతి, హెచ్ఎం రమాదేవి, ఏఎన్ఎంలు, గ్రామ పంచాయతీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రుణమాఫీకి షరతులు ఎందుకు..?

- బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి ఆంజనేయులుగౌడ్



నవతెలంగాణ-రెబ్బెన

రైతు రుణమాఫీకి ప్రభుత్వం షరతులు ఎందుకు విధించిందని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి ఆజనేయులు గౌడ్ ప్రశ్నించారు. బుధవారం గోలేటి గ్రామపంచాయతీ దుగ్గపూర్ గ్రామంలో రైతులతో కలిసి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో అధికారంలో రావడానికి అందరికీ రైతు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలో వచ్చిన కాంగ్రెస్ హామీకి భిన్నంగా ఇప్పుడు షరతులు ఎందుకు పెడుతుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి రుణమాఫీకి ఆహార భద్రత కార్డు, ప్రకటించడమంటే లక్షల మంది రైతుల ఆశలపై నీళ్లు చల్లడమేనని అభిప్రాయపడ్డారు. పదేండ్లలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వని ప్రభుత్వం ఇప్పుడు రేషన్ కార్డు నిబంధన పెట్టడం సరికాదన్నారు. కంటి తుడుపు చర్యగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేషన్ కార్డు ఆధారంగా తీసుకోమని చెబుతున్న జీఓలో మాత్రం స్పష్టంగా రేషన్ కార్డు అనేది తప్పనిసరి చేయడంతో చాలా మంది రైతులు నష్టపోతారన్నారు. ఇప్పటికీ ధరణి భూ సమస్యలతో రైతులు ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారన్నారు. రైతులందరికీ రుణ మాఫీ చేయాలని లేని పక్షంలో ఆందోళనలు చేపడుతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మడవి జంగు, కుడిమెత పైకు, మడవి దిగంబర్ పాల్గొన్నారు.

ఘనంగా ముక్కోటి ఏకాదశి

నవతెలంగాణ-బెజ్జూర్

మండలంలోని వివిధ గ్రామాల్లో బుధవారం ముక్కోటి ఏకాదశి పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక రంగనాయక ఆలయంలో ఉదయం పూజలు నిర్వహించారు. అనంతరం ఎక్కమ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు రంగనాయక స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. గతంలో ఆలయ అభివృద్ధి కోసం రూ.17 లక్షలు మంజూరయ్యాయని, పనులు జరగక నిధులు వెనక్కి వెళ్లినట్లు ఆలయ కమిటీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చింది. స్పందించిన ఎమ్మెల్యే దేవాదాయ కమిషనర్‌తో మాట్లాడి తిరిగి ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కొంద్ర మనోహర్ గౌడ్, కొప్పుల శంకర్, శ్రావణ్, సామల తిరుపతి, నేరెళ్ల సంతోష్, తంగడిపల్లి నిలేష్, జాడీ దిగంబర్, శ్రీనివాస్, శ్యాంసుందర్, చెప్పకుర్తి వెంకటి పాల్గొన్నారు.

వాంకిడి :మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ఏకాదశి సందర్భంగా ఆయా ఆలయాల్లో భక్తులు ఉదయం నుండి పూజలు నిర్వహించారు. మొదటి ఏకాదశి కావడంతో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

నాటు సారా రవాణా చేస్తే కఠిన చర్యలు



నవతెలంగాణ-రెబ్బెన

నాటు సార రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆసిఫాబాద్ ఎక్సైజ్ సీఐ దీపక్ హెచ్చరించారు. జిల్లా ఎక్సైజ్ అధికారి జ్యోతి కిరణ్ సమాచారంతో రెబ్బెన మండలంలోని ఖైరిగూడ గ్రామం వద్ద నాటుసారా చేస్తున్నారన్న సమాచారం మేరకు గస్తీ నిర్వహించి రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని నిందితులను పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటు సారా సరఫరా చేయడం తయారు చేయడం నేరమన్నారు. ఇద్దరు వ్యక్తులు రాంకుమార్, సీతారాంలను పట్టుకొని వారి నుండి 20 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసినట్లు వివరించారు. ఈ దాడుల్లో ఎస్ఐ రమేష్, సిబ్బంది లక్ష్మణ్, సురేష్, ధను పాల్గొన్నారు.

20 నుండి సంక్షేమ హాస్టళ్ల యాత్రలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో సంక్షేమ గురుకుల మేనేజ్మెంట్ కస్తూర్బ హాస్టల్‌లలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ నెల 20 నుండి కేవీపీఎస్ రాష్ట స్థాయి ఆధ్వర్యంలో సంక్షేమ హాస్టల్ యాత్రలు నిర్వహించడం జరుగుతుందని కమిటీ కార్యదర్శి దుర్గం దినకర్ వెల్లడించారు. హనుమకొండలో జరుగుతున్న రాష్ట్రస్థాయి వర్క్ షాప్‌లో మాట్లాడారు. జిల్లాలో హాస్టల్లో నెలకొన్న సమస్యలు కలెక్టర్ దష్టికి తీసుకువెళ్లే ఉద్దేశంతో సంక్షేమ హాస్టల్ యాత్రలు నిర్వహిస్తామన్నారు. సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని సభ దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం జిల్లా రిపోర్టు ప్రవేశపెట్టారు.

అధ్వానంగా హేటిగూడ ప్రధాన రహదారి

- డ్రైనేజీలు లేక మురుగునీరు రోడ్డుపైకి
- కొద్దిపాటి వర్షానికే బురదమయం
- అవస్థలు పడుతున్న విద్యార్థులు, స్థానికులు



బురద మయంగా మారిన హేటిగూడ ప్రధాన రహదారి



వరి మడులను తలపిస్తున్న పాఠశాల ఎదుట ఉన్న దారి

నవతెలంగాణ-చింతలమానేపల్లి

మండల కేంద్రానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న హేటిగూడ నూతన గ్రామపంచాయతీ సమస్యల వలయంలో ఉంది. గ్రామంలో రహదారులు అధ్వానంగా తయారయ్యాయి. రోడ్లు గుంతలు పడి చిన్నపాటి వర్షానికే బురదమయంగా మారుతోంది. అంతేకాక డ్రైనేజీలు లేక మురుగు నీరంతా రోడ్డుపైకి వచ్చి చేరుతుండడంతో దుర్గంధం వెదజల్లుతోంది. రుద్రాపూర్, హేటిగూడ గ్రామాల మధ్య వాగుపై వంతెన నిర్మించి రెండు సంవత్సరాలు పూర్తయినప్పటికీ, వంతెన అప్రోచ్ రోడ్డు సరిగా లేక ఎడ్ల బడ్లు మంతెన ఎక్కలేక, ద్విచక్ర వాహనాలు కూడా కిందపడ్డ పలు సందర్భాలున్నాయయి. గుంతల్లో నీరు నిలవడంతో రాకపోకలు సాగించే సమయాన ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, ఎన్నికలప్పుడే రాజకీయ నాయకులకు తమ సమస్యలు గుర్తుకొస్తున్నాయంటూ ప్రజలు మండిపడుతున్నారు.

చూట్టు తిరిగి వెళ్లాల్సిందే..

హేటిగూడ నుండి కుంటలమానేపల్లి, తుమ్మలగూడ, రెబ్బెన గ్రామాలకు ఆయా గ్రామ ప్రజలు తరచూ రాకపోకలు సాగించేందుకు ఇదే ప్రధాన లింకు రోడ్డు. కుంటలమానేపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాల ఉన్నందున పాఠశాల సెలవు రోజులలో విద్యార్థులు ఈ రోడ్డు ద్వారానే రాకపోకలు సాగిస్తూ ఉంటారు. హేటిగూడ, కుంటలమానేపల్లి గ్రామాల మధ్య వాగుపై వంతెన లేక వర్షాకాలంలో వాగు దాటలేని పరిస్థితి. ఆ గ్రామాలకు బంధాలు తెగిపోయి. రైతులు పొలాలలో వెళ్లాలంటే చుట్టూ తిరిగి ఎనిమిది, పది కిలోమీటర్లు దూరం వెళ్లాల్సి ఉంటుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. రుద్రాపూర్, హేటిగూడ వంతెనకు అప్రోచ్ రోడ్డు ఉన్న అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని, వర్షాలు పడితే దారుణంగా తయారవుతుందని స్థానికులు వాపోతున్నారు. ఇక ముసురు పెడితే రోడ్డులో ఎక్కడ గుంత ఉందనేది తెలియదని, దీంతో అనేకమంది ప్రమాదాల బారిన పడాల్సి వస్తుందని. గతంలో అనేక మంది వాహనదారులు పల్టీలు కూడా కొట్టి గాయపడిన ఘటనలు ఉన్నాయని చెబుతున్నారు.

విద్యార్థుల అవస్థలు

హేటిగూడ ప్రధాన రహదారి ద్వారానికి ఎదురుగా ఉన్న ప్రభుత్వ పాఠశాల రోడ్డు గుంతలు పడ్డాయి. చినుకు పడినప్పుడల్లా.. నీరు నిలిచి వరి మడులను తలపిస్తోంది. దీంతో పాఠశాలకు వచ్చే విద్యార్థులు, ఉపాధ్యాయులు నానా అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా బాధలను గుర్తించి గుంతల రోడ్డును బాగు చేయాలని కోరుతున్నారు.

గుంతలు, మురుగుతో సమస్య..



గుర్లె అజయ్ హేటిగూడ

రోడ్డుపై గుంతలతో పాటు డ్రెయిన్లు సక్రమంగా లేకపోవడంతో మురుగు నీరు కూడా రోడ్డుపైకి పారుతోంది. దీంతో గుంతల్లో ఆ మురుగు నీరంతా చేరి రాకపోకలు సాగించే సమయాన నరకంగా ఉంటుంది. రాత్రి పరిస్థితి ఏ విధంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. అధికారులు దృష్టిసారించి సమస్యకు పరిష్కారం చూపాలి.

కేంద్ర నిధులు దారి మళ్లిస్తున్నారు

- ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు
- కనీస నిధులు కేటాయించడం లేదు
- అభివృద్ధి ఎలా సాధ్యమవుతుంది..?
- పోడుభూమికి పట్టాలు ఇవ్వాలి



సోమిని రహదారిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే హరీష్ బాబు

నవతెలంగాణ-బెజ్జూర్

వెనుకబడిన జిల్లాలకు నిధులు కేటాయించడంలో రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు ఆరోపించారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామపంచాయతీలో మెయింటినెన్స్ కోసం కూడా నిధులు కేటాయించడం లేదని మండిపడ్డారు. డీఎంఎఫ్‌టీ నిధులు కూడా ఇవ్వడం లేదని ఆరోపించారు. ఎమ్మెల్యేలకు కేటాయించాల్సిన ఏసీడీపీ నిధులు సైతం ఆరు నెలల నుంచి కేటాయించడం లేదని, దీంతో అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. పారిశుద్ధ పనులకు నిధులు లేక గ్రామాల్లో ఎక్కడ వేసిన గొంగడి అక్కడ అన్న చందంగా ఉందన్నారు. నిధుల కోసం అడిగితే రుణమాఫీ తర్వాతే నిధులు కేటాయిస్తామని చెప్తున్నారన్నారు. కేవలం రూ.7000 వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేశారని తెలిపారు. ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని, కానీ విడతల వారీగా రుణమాఫీ చేస్తామని ఇప్పుడు చెప్తున్నారన్నారు. దీంతో చాలామంది రైతులు నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రేషన్ కార్డు ప్రామాణికంగా తీసుకొని రుణమాఫీ చేస్తామని చెప్పడం విడ్డూరమని, దీంతో చాలామంది రైతులు రుణమాఫీకి అర్హత సాధించలేక నష్టపోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. పోడుభూములకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలపై అసెంబ్లీలో ప్రస్తావిస్తామని, దీనికి సంబంధించిన కార్యాచరణను రూపొందించినట్లు పేర్కొన్నారు. 90 అంశాలతో కూడిన ప్రశ్నలను అసెంబ్లీలో ప్రస్తావించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. కేంద్రం ఇచ్చే నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లిస్తుందని, సీఆర్ఎఫ్ నిధులు కూడా వాడుకుంటున్నారని ఆరోపించారు. సోమిని గ్రామంలో పాఠశాల ఎడ్ల కొట్టంలో కొనసాగుతుందని ఇదే రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధికి సింహంగా మారుతుందన్నారు. అనంతరం సోమిని రహదారిని పరిశీలించారు. అటవీ అనుమతులు కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కొంద్ర మనోహర్ గౌడ్, కొప్పుల శంకర్, సామల తిరుపతి, జాడి దిగంబర్, శ్రావణ్, భాస్కర్, రాజు, నేరెళ్ల, సంతోష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ముగిసిన ఎఫ్‌బీఓ కౌన్సెలింగ్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

సాధారణ బదిలీల్లో భాగంగా జిల్లాలో అటవీ శాఖ బీట్ అధికారుల బదిలీల ప్రక్రియ బుధవారం సాయంత్రం ముగిసింది. జిల్లా అటవీ శాఖ అధికారి నీరజ్ కుమార్ టిబ్రేవాల్ ఆధ్వర్యంలో ఎఫ్‌డీఓ వేణుబాబు, ఎఫ్ఆర్ఓ అప్పలకొండలు కౌన్సిలింగ్ ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అటవీ శాఖ అధికారి మాట్లాడుతూ అటవీ పర్యవేక్షణలో బీట్ అధికారుల పాత్ర ఎంతో ఉంటుందన్నారు. జిల్లాలో 57 మందికి బదిలీ జరిగిందని నిబంధనల ప్రకారం బదిలీలు నిర్వహించినట్లు తెలిపారు. అయితే కొంతమందికి అనుకున్న ప్రాంతంలో బీట్ దొరకలేదని వారివారి సామర్థ్యం మేరకు జిల్లా అవసరాల మేరకు బీట్‌లు కేటాయించామన్నారు. కేటాయించిన బీట్‌లో విధులు సక్రమంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారి యోగేష్, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా పీరీల వేడుకలు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

కులమతాలకతీతంగా జరుపుకునే పీరిల పండుగ వేడుకలు జిల్లా కేంద్రంలో ఘనంగా ముగిశాయి. బుధవారం జిల్లా కేంద్రంలోని జనకపుర్‌లో మొహర్రం పదవరోజు రోజు పండుగ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మలిధ ముద్దలు, బెల్లం షర్బత్, ప్రత్యేక వంటకాలతో డప్పు చప్పుళ్ళ మధ్య వేలాది మంది భక్తులు జరిగిన సందడిని గుర్తు తెచ్చుకుంటూ భక్తులు ఘన వీడికోలు పలికారు. అనంతరం పీరీల మందిరం నుంచి పీరీలను వేలాది మంది భక్తులతో నృత్యాలు చేస్తూ ఉత్సవాలు జరుపుతూ పిరిలను ఊరేగింపు చేసి పీర్ల లోకానికి పంపించారు. కార్యక్రమంలో నిర్వాహకులు హసీన్, సుధాకర్, నారాయణ, బాబా, రఫిక్, రాకేష్, నజీర్, భక్తులు పాల్గొన్నారు.

కెరమెరి : మత సామరస్యానికి ప్రతీక మొహర్రం ఉత్సవాలని మాజీ ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు, వైస్ ఎంపీపీ సయ్యద్ అబుల్ కలాం అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన మొహర్రం ఉత్సవాల్లో పాల్గొన్నారు. అనంతరం ప్రజలకు షర్బత్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ నిసార్ అహ్మద్, మజీద్ సదర్ ఇసూఫ్, ఇసాక్ పాల్గొన్నారు.

బెజ్జూర్ : మొహర్రం పదవ రోజును పురస్కరించుకొని హజ్రత్ ఇమామ్ హుస్సేన్ అలీ రజియల్లాహు అన్హ జ్ఞాపకార్థం గోల్కొండ మసీద్ సొసైటీ సభ్యులు ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరమును షర్బత్ (పాల పానీయం) పంపిణీ చేశారు. కార్యక్రమంలో మసీద్ ఏ ఉమర్ గోల్కొండ కమిటీ అధ్యక్షులు అమీరుద్దీన్, సభ్యులు మహమ్మద్ యూసుఫ్ ఖాన్, అబ్దుల్ మతిన్, తాజుద్దీన్, తెలంగాణ జావిద్, మక్బూల్ హుస్సేన్, జావిద్ ఖాన్,ఫెరోజ్ రజా ఖాన్, నజీముద్దీన్, తాహెర్ హుస్సేన్, నిహాల్ అహ్మద్ పాల్గొన్నారు..

ప్రారంభమైన గుండి వాగు కష్టాలు

- అడ ప్రాజెక్టు గేట్ల ఎత్తివేత



నవతెలంగాణ-ఆసిఫాబాద్

రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో మండలంలోని గుండి గ్రామస్తులకు కష్టాలు మొదలయ్యాయి. వర్షం కొంత పెరగడంతో అడ ప్రాజెక్టులు గేట్లు ఎత్తి దిగువకు నీళ్లు వదులుతున్న నేపథ్యంలో గుండి వద్ద ప్రవాహం పెరిగింది. దీంతో గ్రామస్తులు మూడు కిలోమీటర్ల దూరం ఉన్న జిల్లా కేంద్రానికి రావడానికి వాంకిడి మీదుగా 30 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి వాగుపై బ్రిడ్జి పూర్తిచేసిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

అడ ప్రాజెక్టు గేట్ల ఎత్తివేత

రెండు రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఆసిఫాబాద్ మండలంలోని అడ ప్రాజెక్టు రెండు గేట్లు ఎత్తి 652 క్యూసెక్కుల నీటిని మంగళవారం ఉదయం నుండి బయటికి వదులుతున్న అధికారులు వరద ప్రవాహం పెరగడంతో గేట్లను ఒక మీటర్ పైకి ఎత్తి 1352 క్యూసెక్కుల నీటిని కిందికి వదులుతున్నారు. మండలంలోని మరో ప్రాజెక్టు వట్టివాగు కూడా సామర్థ్యం కంటే ఎక్కువగా నీరు వస్తున్న నేపథ్యంలో ఇదే వర్షపాతం నమోదైతే గురువారం గేట్లు ఎత్తే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే లోతట్టు ప్రాంతాల ప్రజలను జిల్లా అధికారులు అప్రమత్తం చేయగా వాతావరణ శాఖ ఐదురోజుల వర్ష సూచన నేపథ్యంలో వాగులు పొంగిపొర్లె ప్రమాదం ఉంది. జిల్లాలో డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బందిని ప్రత్యేకంగా 30 మందిని నియమించినట్లు ఎస్పీ డీవీ శ్రీనివాసరావు తెలిపారు.

నూతన రాష్ట్ర కమిటీని బర్తరఫ్ చేస్తున్నాం

- కొలావార్ రాష్ట్ర అధ్యక్షుడు బుర్సపోచయ్య



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఎటువంటి అనుమతులు లేకుండా ఈనెల 14న నియమించిన రాష్ట్ర కమిటీని బర్తరఫ్ చేస్తున్నట్లు కొలావార్ రాష్ట్ర అధ్యక్షుడు బుర్స పోచయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని చత్రపతి భవన్‌లో రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ప్రతి గ్రామంలో ఘనంగా నిర్వహించాలన్నారు. 2006 అటవీ హక్కుల చట్టాన్ని నిర్వీర్యం చేసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలన్నారు. జీఓ నెంబర్ 3 పునరుద్ధరించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. అప్పుడే ఆదివాసులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం ప్రకటించిన డీఎస్సీ రద్దుచేసి అదనపు పోస్టులతో కొత్త డీఎస్సీ వేయాలన్నారు. ఆదివాసుల కోసం ప్రత్యేక డీఎస్సీ వేయాలన్నారు. కొలావార్ సంఘంలో కొంతమంది వ్యక్తులు సంఘాన్ని నిర్వీర్యం చేసేలా ప్రయత్నాలు చేస్తున్నారని అటువంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. 1/70 చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి ఆదివాసులకు న్యాయం చేయాలన్నారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర సలహాదారు నాంపల్లి శంకర్, ఉపాధ్యక్షులు పోచం, గోపాల్, రాజన్న, జిల్లాలోని నాయకుల పాల్గొన్నారు.

ప్రతిభ ఉపకార వేతనాలకు ఆదర్శ విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలోని పీఎం శ్రీ తెలంగాణ ఆదర్శ కళాశాలకు చెందిన 24 మంది విద్యార్థులు కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ అందించే కేంద్ర ప్రభుత్వ ప్రతిభా ఉపకారవేతనాలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ తెలిపారు. ఈ సంవత్సరం ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులలో 927 మార్కులకు పైగా సాధించిన 24మందిని మెరిట్ ఆధారంగా ఇంటర్ బోర్డు విడుదల చేసిన ప్రాథమిక జాబితాలో చోటు సాధించారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు డిగ్రిలో సంవత్సరానికి రూ. 10 వేల చొప్పున, పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లో సంవత్సరానికి రూ. 20,000 చొప్పున మొత్తం రూ.70,000 ఉపకారవేతనం పొందడానికి అర్హత సాధించారు. ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంచిర్యాల
గురువారం | జులై 18, 2024 | www.navatelangana.com

మంచిర్యాలలో భారీ వర్షం

నవతెలంగాణ-మంచిర్యాల



మంచిర్యాల జిల్లాలో మంగళవారం రాత్రి నుంచి బుధవారం ఉదయం 10 గంటల వరకు భారీ వర్షం కురిసింది. పట్టణంలోని రోడ్లన్ని జలమయం కావడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పలు కాలనీల్లో వరద నీరు చేరడంతో రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. అత్యవసర సమయంలో గొడుగులు, రైన్ కోట్‌లు ధరించి వీధుల్లోకి వచ్చి పనులు ముగించుకున్నారు. పలు కాలనీల్లో డ్రైనేజీ లేక పోవడం తో వర్షపు నీరు రోడ్లపై చేరింది.

అక్రమంగా తరలిస్తున్న మద్యం బాటిళ్ల పట్టివేత

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్



మహారాష్ట్ర నుంచి అక్రమంగా తరలిస్తున్న మద్యం బాటిళ్లను పట్టుకున్నట్లు ఆదిలాబాద్ ఎక్సైజ్ సీఐ విజేందర్ తెలిపారు. ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన దాడులలో జైనథ్ మండలం గిమ్మ గ్రామానికి చెందిన మాదాసు సాయి వద్ద 2 లీటర్ల 6 మహారాష్ట్ర మద్యం బాటళ్లను తరలిస్తుండగా పట్టుబడినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు నిందితుడిని అరెస్ట్ చేసి బాటిళ్ల స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇందులో ఎక్సైజ్ సిబ్బంది ఉన్నారు.

ఉప ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్ల పరిశీలన



నవతెలంగాణ-బజార్‌హత్నూర్

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క త్వరలో మండలంలోని పిప్రి గ్రామానిఎకి రానున్న నేపథ్యంలో కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ గౌస్ ఆలం, ఐటీడీఏ పీఓ ఖుష్బుగుప్తా బుధవారం హెలిప్యాడ్, మీటింగ్, స్థలాన్ని పరిశీలించారు. సభ స్థలిలో చేపట్టిన ఏర్పాట్లను ప్రత్యేక్షంగా పర్యవేక్షించారు. పర్యటనలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని సంబందింత అధికారులకు ఆదేశించారు.

ఉరేసుకుని వ్యాపారి ఆత్మహత్య



నవతెలంగాణ-లక్సెట్టిపేట

పట్టణంలోని పాతబస్టాండ్ ఏరియాలో శేశోద్యల ప్రతాప్ సింగ్(55) వ్యాపారి తన దుకాణంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ సతీష్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. తన భార్యతో కలిసి స్థానికంగా బొల్ల దుకాణం నడుపుతున్నాడు. గత కొంత కాలంగా వ్యాపారం సరిగ్గా సాగడం లేదు. అక్కడక్కడా అప్పులు కూడా చేసాడు. గత కొద్ది రోజులుగా ముగ్గురు వ్యక్తులతో ఎదో వ్యాపారం చేసి డబ్బు పొడగొట్టుకుని ఇబ్బంది పడ్డారు. తనకు కూడా బయట సుమారు రూ.కోటి వరకు రావాల్సి ఉంది. తనకు రావాల్సిన డబ్బు సమయానికి రాకపోగా తను తెచ్చిన చోట చెల్లించలేక పోతున్నానని మనోవేదనకు గురై ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తను ఇచ్చే అప్పు వివరాలు అదేవిధంగా తనకు ఇవ్వాల్సిన వాళ్ళా వివరాలు మొత్తం సూసైడ్ నోట్‌లో రాసి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని భార్య ఉమ పిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

పార్లమెంట్‌లో ఉపాధ్యాయ సమస్యలపై ప్రస్తావించాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రానున్న బడ్జెట్ సమావేశాల్లో ఉపాధ్యాయ, ఉద్యోగ సమస్యలపై పార్లమెంట్‌లో ప్రస్తావించాలని తపాస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సునీల్ చౌహాన్, వలబోజు గోపికృష్ణ కోరారు. ఈ విషయమై బుధవారం ఎంపీ గోడం నగేష్‌ను ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఉద్యోగుల ఐటీ పరిమితి రూ.5 లక్షల నుండి రూ.8 లక్షల వరకు పెంచేలా కృషి చేయాలని కోరారు. నూతన పెన్షన్ విధానం రద్దుకై ప్రతిపాదనలు ఇవ్వవలసిందిగా కోరారు. జిల్లాలో నూతన సైనిక పాఠశాల మంజూరుకు ప్రాతినిధ్యం వహించాలని విన్నవించారు. సెకండరీ టీచర్ ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించేలా చట్ట సవరణ చేయాలని కోరారు. కార్యక్రమంలో తపస్ సభ్యులు ఉన్నారు.

ఘనంగా కట్ట పోచమ్మ దేవాలయ వార్షికోత్సవం



నవతెలంగాణ-మంచిర్యాల

పట్టణంలోని కట్ట పోచమ్మ దేవాలయం రెండవ వార్షికోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మహిళలు పెద్ద ఎత్తున బోనాలు సమర్పించారు. హైదరాబాద్‌కు చెందిన జోగిని శ్యామల ముఖ్య అతిథిగా వచ్చి అమ్మవారికి బోనం సమర్పించగ, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు కొడుకు, కోడలు చరణ్, శైలేఖ్య లు అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. హమాలివాడలో గల పంచముఖి హనుమాన్ ఆలయం నుంచి కట్ట పోచమ్మ ఆలయం వరకు మహిళలు, జోగిని శ్యామల బోనం ఎత్తుకొని నృత్యాలు చేస్తూ తరలి వెళ్లారు. అనంతరం అమ్మవారికి మొక్కులు సమర్పించి జోగిని శ్యామల మాట్లాడుతూ మొదటి, రెండవ సంవత్సరం వార్షికోత్సవాలకు ముఖ్య అతిథిగా మంచిర్యాలకు రావడం సంతోషంగా ఉందన్నారు, మంచిర్యాల జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపింది. ఆలయ కమిటీ చైర్మన్ నల్ల శంకర్, కమిటీ సభ్యులు, పట్టణ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో మొహరం వేడుకలు

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

మొహర్రం వేడుకలను పట్టణంలో భక్తి శ్రద్ధల నడుమ జరుపుకున్నారు. బుధవారం హస్సేన్ హుస్సేన్ దేవస్థానాలు భక్తులతో కిటకిటలాడాయి. సవారి బంగ్లాల వద్ద భక్తుల కోలహలం కనిపించింది. పట్టణంలోని తిర్పెల్లి, బొక్కలగూడ, శాంతినగర్, దస్నాపూర్, సుభాష్‌నగర్ తదితర కాలనీల్లో సవార్ల ఊరేగింపు నిర్వహించారు. డప్పుచప్పుళ్ల నడుమ యువత కేరింతలు కొడుతూ సవార్లను ప్రధాన వీధుల గుండా ఊరేగించారు. గుండం అడుతూ సందడి చేశారు.

ఉద్యమ ద్రోహులే పార్టీని వీడారు

- సిర్పూరులో బీఆర్ఎస్‌కు పునర్వైభవం తీసుకొస్తాం
- బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



నవతెలంగాణ-కాగజ్‌నగర్

ఉద్యమ ద్రోహులే బీఆర్ఎస్ పార్టీని వీడారని ఆ పార్టీ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ విమర్శించారు. బుధవారం కాగజ్‌నగర్‌లోని పద్మశాలి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలో రాజకీయ పదవులు అనుభవించి. అధికారం కోల్పోగానే కాంగ్రెస్‌లో చేరిన వారు నిజమైన ఉద్యమ నాయకులు కాదని, వారికి రాజకీయ భవిష్యత్తు ఉండదని అన్నారు. ఈ ప్రాంతాన్ని మరింత దోచుకోవడం కోసమే వారు పార్టీని మారారని మండిపడ్డారు. సిర్పూరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పునర్వైభవం కోసం ప్రతీ కార్యకర్త కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ హయాంలో తలపెట్టిన ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు పనులను త్వరితగతిన ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ప్రాజెక్టు కోసం సేకరించిన భూములకు సంబంధించిన రైతులకు ఇంకా నష్టపరిహారం అందించలేదని అన్నారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న తుమ్మిహెటి, సాండ్‌గాం, రన్‌వెల్లి, కోర్సిని, గూడెం, హుడ్కిలి, లోనవెల్లి, సుర్జాపూర్, జంబుగ ఎత్తిపోతల పథకాలను తిరిగి వినియోగంలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దులో ఉన్న కర్జవెల్లి-గూడెం మార్గానికి బీటీ రహదారి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. అధికారం అండతో కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై గుండాగిరీ చేస్తున్నారని, దీనిని సహించేది లేదని అన్నారు. సిర్పూరు పేపర్ మిల్లులో వెంటనే గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ మిల్లులో స్థానిక ఉద్యోగులకు తక్కువ వేతనాలు ఇస్తూ, స్థానికేతరులకు మాత్రం అధికంగా వేతనాలు చెల్లిస్తున్నారని అన్నారు. అనంతరం బీఆర్ఎస్ నియోజకవర్గ కన్వీనర్‌గా లెండుగురె శ్యాంరావును నియమించారు. అదేవిధంగా సిర్పూరు మండల కన్వీనర్‌గా అస్లాంబిన్ అబ్దుల్లా, బెజ్జూరుకు సోయం చిన్నయ్య, కాగజ్‌నగర్‌కు ఆవుల రాజ్‌కుమార్, దహెగాంకు నస్పుర్ లక్ష్మి, కౌటాలకు బండు, పెంచికల్‌పేట్‌కు బిట్టు శ్రీనివాస్, చింతలమానెపల్లికి గోమాసె లాంచులను నియమించినట్లు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ప్రకటించారు.

ఇథనాల్ ఫ్యాక్టరీని రద్దు చేయాలి

కాగజ్‌నగర్ మండలం అంకుసాపూర్ సమీపంలో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్మిస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీని రద్దు చేయాలని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. ప్రెస్‌మీట్‌కు ముందు ఏర్పాటు చేసిన కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ పులుల అభయారణ్యానికి కేవలం 60 మీటర్ల దూరంలో ఈ ఫ్యాక్టరీ నిర్మిస్తున్నారని, దీనికి నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ, నేషనల్ బోర్డు ఫర్ వైల్డ్‌లైఫ్ నుంచి ఎలాంటి అనుమతులు లేవని అన్నారు. అయినా నిబంధనలకు విరుద్ధంగా ఈ ఫ్యాక్టరీ పనులు చేపడుతున్నారని అన్నారు. పులులు చనిపోతే ఆదివాసీ బిడ్డలను బాధ్యులు చేసే అటవీ శాఖాధికారులు ఈ ఫ్యాక్టరీ పనులపై ఎందుకు మౌనంగా ఉన్నారని ఆయన ప్రశ్నించారు.

నేటి నుంచే రుణమాఫీ

- రూ.లక్ష లోపు ఉన్న వారికి మొదట విముక్తి
- జిల్లాలో 29 వేల మంది రైతులకు లబ్ది

నవతెలంగాణ-మంచిర్యాల

ఎట్టకేలకు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంది. ప్రభుత్వం ఏర్పాటు అయిన వంద రోజుల్లోనే క్రాప్ లోన్ పెండింగ్‌లో ఉన్న రైతులకు రూ.రెండు లక్షల రుణాలు 100 రోజుల్లో మాఫీ చేస్తామని చెప్పారు. కాస్త ఆలస్యం అయినప్పటికీ రూ. రెండు లక్షలు సీఎం రేవంత్‌రెడ్డి రుణమాఫీ ప్రకటించడంతో జిల్లా రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో దాదాపు 95 వేల మంది రైతులకు గాను పలు బ్యాంకులు కలిపి సుమారు రూ.850 కోట్ల రుణాలు పెండింగ్‌లో ఉన్నట్లు అధికారులు తెలిపారు. రేషన్ కార్డుతో సంబంధం లేకుండా పట్టా పాస్ పుస్తకం కలిగి ఉన్న రైతులకు పెండింగ్‌లో ఉన్న రుణాలు మాఫీ చేస్తామని సీఎం ప్రకటించడంతో జిల్లా రైతులు సంతోషం వ్యక్తం చేశారు. గురువారం సాయంత్రం నుంచి గ్రామాల్లో ఉన్న రైతు వేదికలు రైతులు సంబరాలు నిర్వహించనున్నారు.

మొదటి విడతలో 29 వేల మందికి లబ్ది

మొదటి విడతగా ప్రభుత్వం చేస్తున్న రుణమాఫీ జిల్లాలో సుమారు 29 వేల మందికి పైగా రైతులకు లబ్ధి చేకూరనుంది. వంద శాతం విజయవంతంగా పంట రుణాలు మాఫీ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం.విడతల వారీగా రైతు రుణమాఫీ చేస్తోన్న సర్కార్ ఇవాళ్టి నుంచి రూ.లక్ష లోపు ఉన్న రైతుల రుణాలను మాఫీ చేయనుంది. రూ.లక్ష లోపు రుణం ఉన్న రైతులకు సాయంత్రం 4 గంటల వరకు డబ్బులు జమ చేసే విధంగా ప్రభుత్వం ఏర్పాట్లు పూర్తి చేసింది. 2018 డిసెంబర్ 13 నుంచి 2023 డిసెంబర్ 9 వరకు బ్యాంకులో రుణం తీసుకొని పెండింగ్‌లో ఉన్న వారికి రుణ మాఫీ వర్తిస్తుందని సీఎం ప్రకటించారు. రైతు కుటుంబంలో ఎవరికి ఎంత భూమి ఉన్న ఎన్ని పంట రుణాలు తీసుకున్న కుటుంబ సభ్యులు అందరికీ కలిపి రూ.లక్ష మాఫీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలోనే రైతు రుణమాఫీ ప్రకటించడంతో జిల్లా రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలి

- మంచిర్యాల డీసీపీ ఏ భాస్కర్

నవతెలంగాణ-తాండూర్



ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని మంచిర్యాల డీసీపీ ఎ భాస్కర్ తెలిపారు. బుధవారం తాండూర్ మాదారం పోలీస్‌స్టేషన్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా పోలీస్‌స్టేషన్‌లోని రికార్డులను తనిఖీ చేసి పోలీసులకు తగు సూచనలు చేశారు. కేసులపై పోలీస్‌స్టేషన్లకు వచ్చే ప్రజల పట్ల మర్యాదగా ప్రవర్తించలన్నారు. తాండూర్ మండలంలో ముఖ్యంగా భూ వివాదాలు, కుటుంబ కలహాల కేసులు సహజంగా కనిపిస్తున్నాయన్నారు. వీటిని నియంత్రించడానికి పోలీసు శాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో పల్లెనిద్ర కార్యక్రమాలు, అలాగే పట్టణాలలో కూడా కాలనీల నిద్రల పేరుతో కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. మండలాలలో భూములను కొందరు వ్యక్తులు ఒకరి వద్ద బయాన తీసుకొని మరొకరికి రిజిస్ట్రేషన్ చేయిస్తూ మోసాలకు పాల్పడుతున్నారని అలాంటి వారి పట్ల పోలీసు శాఖ అధికారులు కఠినంగా వ్యవహరిస్తారన్నారు. అలాగే పట్టణాలలో ఒకే ప్లాట్లను ఇరువురు వ్యక్తులకు అమ్మి మోసాలకు పాల్పడే వ్యక్తులపై చర్యలు తీసుకోవడమే కాక వారిపై రౌడీ షీట్ కేసులు చేస్తామన్నారు. నేరాల నియంత్రణకు గ్రామాల్లో ప్రజలు, వ్యాపార సముదాయాల వారు కమ్యూనిటీ కాంటాక్ట్‌లో భాగంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నట్లయితే నేరాలను నియంత్రించవచ్చు నన్నారు. అనంతరం మాదారం పోలీస్‌స్టేషన్ గ్రౌండ్‌ను పరిశీలించి దానికి ఫెన్సింగ్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డీసీపీ వెంట బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ తాండూర్ సీఐ కె కుమారస్వామి, ఎస్సై సిహెచ్ కిరణ్ కుమార్, మాదారం ఎస్ఐ తిరుమలరావు ఉన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చాలి : ఎమ్మెల్యే



నవతెలంగాణ-తాంసి

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్‌రెడ్డి తప్పక నెరవేర్చాలని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. బుధవారం భీంపూర్ మండలంలోని అందర్బంద్ గ్రామంలో నిర్వహించిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మొదటగా గ్రామంలో సవారీ షెడ్డు నిర్మాణానికి భూమిపూజ, గిరిజన ఆశ్రమ పాఠశాలలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. అనంతరం మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 24 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను డీసీసీబీ చైర్మన్ అడ్డి బోజరెడ్డితో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి చెక్కులు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలో కల్యాణలక్ష్మి పథకంలో భాగంగా నగదుతోపాటు తులం బంగారం కూడా అందజేయాలని డిమాండ్ చేశారు. ఆశ్రమ పాఠశాలల్లో గిరిజన విద్యార్థిని విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పించాలని శిథిలావస్థలో ఉన్నటువంటి భవనాలు తొలగించి నూతన భవనాలకు ప్రత్యేక నిధులు విడుదల చేయాలని ఏ ఒక్క విద్యార్థి కూడా చదువుకు దూరం కాకుండా పాఠశాల సిబ్బంది ప్రతి గిరిజన గ్రామాలకు వెళ్లి విద్యార్థులను హాస్టల్లో చేర్చుకొని మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలన్నారు. అనంతరం మాజీ జడ్పీటీసీ సుధాకర్ అనారోగ్యంగా ఉండడంతో ఇంటికి వెళ్లి ఆయన యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, మండల కన్వీనర్ నాగయ్య, మాజీ ఎంపీపీ సంతోష్, ప్రీతంరెడ్డి, అనిల్, గోవర్ధన్ యాదవ్, మాజీ సర్పంచులు లింబాజి, లస్మన్న, కల్లప్ యాదవ్, మాజీ ఎంపీటీసీ మహేందర్, నితిన్, స్వామి, అఫ్రోజ్, అశ్విన్, రౌఫ్, శంకర్, అజయ్, దేవేందర్‌రెడ్డి, పాల్గొన్నారు.

మాదారంలో తాగు నీటి కటకట

నవతెలంగాణ-తాండూర్

మండలం సింగరేణి ప్రాంతమైన మాదారం టౌన్ షిప్‌లో గత రెండు రోజుల నుంచి మంచినీటి సమస్య తీవ్రంగా నెలకొంది. ఎంవీకే 1ఇన్‌క్లైన్ నుంచి ఫిల్టర్ బెడ్‌కూ సరఫరా చేసే విద్యుత్ మోటారు చెడిపోవడంతో ఈ సమస్య తలెత్తింది. రెండు రోజుల నుంచి మంచి నీటిసరఫరా లేకపోవడంతో సింగరేణి యాజమాన్యం ప్రత్యామ్నాయంగా ట్యాంకుల ద్వారా కార్మిక కాలనీలో సరఫరా చేస్తుంది. సంబంధిత అధికారులు కూడా విద్యుత్ మోటారు మరమ్మతు పనులను చేపడుతున్నట్లు తెలిపారు.



తప్పుదోవ పట్టిస్తున్న ఏఐటీయూసీ

నవతెలంగాణ-నస్పూర్

గుర్తింపు పత్రం కాలపరిమితితో తప్పుతోవ పట్టిస్తున్న ఏఐటీయూసీ విధానాన్ని కార్మికులు తిప్పికొట్టాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహ రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గుర్తింపు కాలపరిమితిపై ఎన్నికల ముందే డిప్యూటీ లేబర్ కమిషనర్ ఎన్నికల ముందు జరిగిన సమావేశంలో అన్ని కార్మిక సంఘాల అభిప్రాయాలు కోరగా 15 సంఘాలలో ఐదు సంఘాలు మాత్రమే నాలుగు సంవత్సరాలు కావాలని, మిగతా 11 సంఘాలు రెండు సంవత్సరాలు కావాలని కోరాయన్నారు. ఆ నిర్ణయాన్ని డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్, చీఫ్ లేబర్ కమిషనర్ ఢిల్లీకి పంపించగా సెంట్రల్ కోడ్ ఆఫ్ డిసిప్లేన్ ప్రకారం రెండు సంవత్సరాల కాలపరిమితితో ఎన్నికలు నిర్వహించాలని డిప్యూటీ సీఎల్‌సీకి లెటర్ రాశారన్నారు. ఆ తదుపరి జరిగిన సమావేశంలో డిప్యూటీ సీఎల్సీ రెండు సంవత్సరాలకే ఎన్నికలు నిర్వహిస్తున్నామని స్పష్టంగా తెలియజేశారని, దానిని అందరూ అంగీకరించే ఎన్నికలకు వెళ్లారని పేర్కొన్నారు. ఈ వాస్తవాన్ని కప్పిపుచ్చాలని ఎవరు ప్రయత్నం చేసినా కార్మికులను పక్కదారి పట్టించడమే అవుతుందన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సమావేశం



నవతెలంగాణ-లోకేశ్వరం

మండలం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో మండలంలోని రాజుర గ్రామంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేశ్వరం మండల ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు సంటెన్న ఉద్యమకారులతో కలిసి తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం వెంటనే గుర్తించాలని ప్రభుత్వం నామినేట్ పదవులలో వారికి అవకాశం కల్పించాలని తెలంగాణ ఉద్యమ సమయంలో పోరాడిన ఉద్యమకారుల గ్రామ కమిటీలను ప్రతి గ్రామంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా నాయకులు చాకేటి లక్ష్మన్న, ఆంజనేయులు, శ్రీరాములు, రాజుర మాజీ సర్పంచ్ ముత్త గౌడ్, బీజేపీ జిల్లా కార్యదర్శి రమేష్, బీఆర్ఎస్ యువ నాయకులు అనిల్, వీడీసీ చైర్మన్ దాసరి ప్రవీణ్, బీజేపీ నాయకులు ఒరికే పోతన్న, రోహిత్, నవీన్ కాంగ్రెస్ యకులు జిల్కరీ సాయి ప్రసాద్ పాల్గొన్నారు.

బంగారు దుకాణాల్లో దొంగతనం

నవతెలంగాణ-భైంసా

పట్టణంలో మంగళవారం అర్ధరాత్రి రెండు బంగారు దుకాణాల్లో చోరీ జరిగింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. సంతోష్‌తో పాటు రాజుకు చెందిన దుకాణాల్లో అర్ధరాత్రి తాళాలు పగులగొట్టి రాజు దుకాణంలో పది కిలోల వెండి, 60 గ్రాముల బంగారంతో పాటు రూ.లక్ష నగదు, సంతోష్‌కు చెందిన దుకాణంలో 15 తులాల బంగారం, ఇరవై వేల నగదు ఎత్తుకెళ్లారు. ఉదయం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఏఎస్పీ అవినాష్ కుమార్, సీఐ రాజారెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. క్లూస్ టీం అధికారులు ఆధారాలు సేకరించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే కోవ లక్ష్మీ

నవతెలంగాణ-నార్నూర్

మండలంలోని నాగల్‌కొండ గ్రామంలో బుధవారం పలు బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే కోవ లక్ష్మీ, మాజీ జెడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్ పరామర్శించారు. జాదవ్ హేమంత్ పెద్ద కర్మ కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హత్యకు గురైన ఉపాధ్యాయుడు జాదవ్ గజేందర్, అలాగే ఉత్తం మహారాజ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం గ్రామంలో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సీసీ రోడ్డు, సైడ్ డ్రైన్ నిర్మాణానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మొహరం వేడుకల్లో పాల్గొన్నారు. వారి వెంట మాజీ గ్రంథాలయ చైర్మన్ కనక యాదవ్‌రావ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీరామ్ నాయక్, వైస్ చైర్మన్ తొడసం నాగోరావ్, బీఆర్ఎస్ నాయకులు మర్సుకోల సరస్వతి, ఇంతియాజ్ లాలా, సయ్యద్ ఖాసీం, పీఏసీఎస్ ఇన్‌చార్జి చైర్మన్ సురేష్ ఆడే ఉన్నారు.

గ్రామంలోనే పరిష్కరించుకోవాలి

నవతెలంగాణ-జైపూర్

ఏదైన సమస్య ఎదురైనప్పుడు గ్రామ పంచాయతీలోనే పరిష్కరించుకునేలా చూడాలని శ్రీరాంపూర్ సీఐ మోహన్ సూచించారు. ఎస్సై శ్రీధర్‌తో కలిసి గంగిపల్లి గ్రామంలో పల్లెనిద్ర చేశారు. పంచాయతీ కార్యాలయంలో తాజా మాజీ సర్పంచ్ లింగారెడ్డితో పాటు స్థానిక నాయకులు, గ్రామస్తులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా గెట్టు, గట్టు పంచాయతీలు ప్రస్తావనకు రావడంతో చిన్నా చితక పంచాయతీలు పెద్దది చేసి చూడడటం, గొడవలు పడటం ఎవరికీ శ్రేయస్కరం కాదన్నారు. సమస్యలు ఉత్పన్నమైనప్పుడు మనస్సు విప్పి మాట్లాడుకొని పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ప్రధానంగా యువకులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, గంజాయి, మత్తు పదార్థాలను దూరం ఉంచాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గంజాయి, నకిలీ విత్తనాల సమాచారం ఎప్పటికప్పుడు పోలీసులకు అందజేయాలని కోరారు.

ఆషాడ మాసం తొలి ఏకాదశి సందడి

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

ఆషాడ మాసం తొలి ఏకాదశి నేపథ్యంలో భక్తులతో ప్రముఖ ఆలయాలు కిటకిటలాడాయి పట్టణంలోని శ్రీమర్వాడి ధర్మశాల వెంకటేశ్వర ఆలయానికి భక్తులు పోటెత్తారు. బుధవారం ఉదయం నుంచి ఆలయానికి భక్తుల తాకిడి కనిపించింది. స్వామివారికి ప్రత్యేక పూజలు, హారతులతో కొలిచి వేద పండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు. ఏకాదశి పర్వదినం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి ఆరాధించారు. అటు ఆషాడ శుద్ధ తొలి ఏకాదశి సందర్భంగా ప్రసిద్ధ ఆలయాల్లో ఆధ్యాత్మిక శోభ నెలకొంది. పట్టణంలోని రాంనగర్ విట్టల్ రుకుంబాయి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు ఉపవాస దీక్షలు పటించి ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. కాలనీవాసులే కాకుండా వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో దర్శనానికి వచ్చి వేద పండితుల ఆశీర్వచనాలను స్వీకరించారు. ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు.